ప్రజాశక్తి

మంగళవారం 14 మే 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విజయవాడ ఎకెటిపిఎం స్కూల్, ఎన్‌టౌన్ పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరిన ఓటర్లు

పోటెత్తిన ఓటర్లు !

కంచికచర్లలో రాత్రి తొమ్మిది గంటల వరకు క్యూలైన్లలో ఉన్న ఓటర్లు

- పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా క్యూలైన్లు
- పలుచోట్ల మొరాయించిన ఇవిఎంలు
- చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం
- కొన్ని చోట్ల రాత్రి 10 గంటల వరకూ పోలింగ్

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో సోమవారం చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజలు ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. వేసవి కావడంతో వాతావరణం వేడెక్కక ముందే ఓటు వేయాలని త్వరపడ్డారు. మాక్ ఓటింగ్ పూర్తయ్యే సరికే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలు కనిపించాయి. పల్లె, పట్టణం, నగరం అనే తేడా లేకుండా ఓటు వేసేందుకు ఆసక్తి కనబరిచారు. దీంతో గంట గంటకూ పోలింగ్ శాతం భారీగా పెరుగుతూ వచ్చింది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ సమయం ముగిసినా కొన్ని కేంద్రాల్లో ఓటర్లు బారులుతీరి కనిపించారు. దీంతో 6 గంటలలోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఓటర్లు ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. దీంతో అనేక పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 9 గంటల వరకూ కూడా పోలింగ్ కొనసాగింది. పోలింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగడంతో ఓటర్లలో విసుగుదల కనిపించింది.

ఓటర్ల అవస్థలు !

కొన్ని పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు తగినన్ని ఏర్పాటు చేయలేదు. మచిలీపట్నంలో నిర్మల స్కూల్, సెయింట్ ఫ్రాన్సిస్, శ్రీ సాయి పబ్లిక్ స్కూల్, టౌన్‌హాలు ప్రాంతాల్లో టెంట్లు చాలక ఓటర్లు క్యూలైన్లలో ఎండలోనే నిలబడాల్సి వచ్చింది. 107, 108 టౌన్ హాలుతోపాటు పలు బూత్‌లలో లైటింగ్ ఏర్పాటు చేయలేదు.

మొరాయించిన ఈవీఎంలు

మచిలీపట్నం 39వ డివిజన్ గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన 144 పోలింగ్ బూత్‌లో ఈవిఎం మొరాయించింది. దీని మరమ్మతులకు చాలా సమయం పట్టింది. ఈ బూత్‌లో సాయంత్రం ఆరు గంటల తర్వాత 300 మందికిపైగా ఓటర్లు క్యూలైన్లో నిలబడ్డారు. అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామంలోని డి.వై.దాసు కాలనీ ప్రాథమిక పాఠశాలలలో ఏర్పాటు చేసిన ఎన్నికల బూత్‌లో గంటకుపైగా ఈవిఎం మొరాయించింది.

మొరాయించిన ఇవిఎంలు

పలుచోట్ల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం

ఎన్‌టిఆర్ జిల్లాలో గంపలగూడెం ప్రత్యేక పాఠశాల, కంచికచర్ల 190 బూత్, విజయవాడ లయోలా కళాశాల బూత్ నెంబరు 56, సత్యనారాయణపురం అమలి స్కూల్ 113 నెంబరు బూత్, విజయవాడ భవానీపురం రవీంద్ర భారతి స్కూల్ 6, 10 నెంబరు బూత్‌లు, జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట మండల పరిషత్ పాఠశాల 15వ పోలింగ్ బూత్, నందిగామ మండలం మునగచర్ల గ్రామం 56వ బూత్‌లలో ఇవిఎంలు మొరాయించడంతో పోలింగ్ (మిగతా 2లో)

కృష్ణాకలెక్టర్ దంపతులు

ఎన్‌టిఆర్‌కలెక్టర్ దంపతులు

ఎన్‌టిఆర్ జిల్లాలో 85 శాతం నమోదు

అత్యధికంగా మైలవరంలో 89 శాతం

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగింది. రాత్రి 11 గంటలకు అందిన సమాచారం ప్రకారం...జిల్లాలో 85 శాతం ఓటింగ్ నమోదైంది. 2019 ఎన్నికల్లో 78.94 శాతం నమోదైంది. ప్రస్తుతం ఐదారు శాతం ఓటింగ్ పెరిగే అవకాశం ఉంది. రాత్రి 9 గంటల వరకూ కూడా ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరిఉన్నారు.

బైబై ఆంధ్రా...!!

- ఓటేసి తిరుగు ప్రయాణం
- జాతీయ రహదారిపై రద్దీ

కంచికచర్ల వద్ద హైదరాబాద్ వైపు పరుగులు తీస్తున్న వాహనాలు

ప్రజాశక్తి కంచికచర్ల : హైదరాబాద్‌తో పాటు తెలంగాణాలో స్థిరపడ్డ ఆంధ్రవాసులు సార్వత్రిక ఎన్నికల్లో ఓటేసి సోమవారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తే జాతీయ రహదారి వాహనాల రద్దీతో నిండిపోయింది. వాహనాలు చీమలదండును తలపించింది. శనివారం నుండి సోమవారం వరకు శెలవు దినాలు కూడా కావటంతో కుటుంబంతో సహా కలిసి రెండు రోజుల క్రితం విజయవాడ వైపు వచ్చిన విషయం తెలిసిందే. సోమవారం వారి గ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంగళవారం నుండి వర్కింగ్ రోజు కావటంతో సాయంత్రం నుండి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. స్వంత కార్లు, ఆర్టీసి, ప్రైవేటు ట్రావెల్స్‌లో తిరుగు పయనమయ్యారు. వాహనాల రద్దీతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర, చిల్లకల్లు, తెలంగాణలోని పంతంగి, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరాయి. అలాగే విజయవాడ బస్టాండ్‌తో పాటు, రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడాయి.

పలుచోట్ల ఘర్షణలు... ఉద్రిక్తత

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడులో వైసిపి, టిడిపి కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇరువైపుల వారిని చెదరగొట్టారు. మరికొందరికి సర్దిచెప్పి పంపారు. ఎ.కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో ఉద్రిక్తత ఏర్పడింది. వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జి.కొండూరు జడ్‌పి హైస్కూల్, ఎపి మోడల్ ప్రైమరీ స్కూల్, కంభంపాడు గ్రామంలో వైసిపి, టిడిపి వారు పరస్పరం దాడులు చేసుకున్నారు. టిడిపి ఎంపి అభ్యర్థి కేశినని చిన్ని సమక్షంలోనే ఈ ఘటన జరిగింది. మైలవరం మండలం గణపవరంలో వైసిపి, టిడిపి కార్యకర్తల ఘర్షణతో రణరంగాన్ని తలపించింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. వైసిపి నాయకుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావుపై టిడిపి నాయకుడు శ్యామ్ కుర్చీతో దాడి చేయటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. విజయవాడ భవానీపురం స్వాతి సెంటర్లో మాజీ ఎంఎల్ఎ, టిడిపి నేత జలీల్ ఖాన్ అనుయాయులకు, వైసిపి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. జలీల్‌ఖాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయనపై దాడికి యత్నించారు. అంతేగాక రోడ్డుపై బైఠాయించిన వైసిపి మద్దతుదారులను పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. జగ్గయ్యపేట శివాపురం పోలింగ్ బూతు వద్ద వైసిపి, టిడిపి నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువైపుల వారు కర్రలతో కొట్టుకున్నారు.

మైలవరంలో గాయపడిన ఏజెంట్

జగ్గయ్యపేటలో రోడ్డుపై బైఠాయించిన కౌన్సిలర్, ఆమె భర్త

గన్నవరంలో తీవ్ర ఉద్రిక్తత

అలాగే కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాదలో ఉద్రిక్తత ఏర్పడింది. వైసిపి, టిడిపి అభ్యర్థులు వల్లభనేని వంశీ, (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

పోటెత్తిన ఓటర్లు !

ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో అర్ధగంట నుండి 45 నిమిషాల వరకు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. అధికారులు వెంటనే ఇవిఎంలను సరిచేయడంతో పోలింగ్ తిరిగి ప్రారంభమైంది. ఉదయం సమయంలో భానుడి ప్రతాపం పెద్దగా లేకపోవడంతో ఓటర్లు మరింతగా బూత్‌లకు వచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు వందల సంఖ్యలో ఓటర్లు బారులు తీరారు. దీంతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు రెండు నుండి మూడు గంటల సేపు వేచి ఉండాల్సి వచ్చింది. క్యూలైన్లలో ఎక్కువగా వృద్ధులు, మహిళలు, వికలాంగులు ఉన్నారు. విజయవాడ బందరు రోడ్డులోని మాంటిస్సోరి పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటర్లు, ఎన్నికల అధికారులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఓటు వేసేందుకు రెండు గంటల సేపు నిల్చొవాల్సి రావడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు కూడా ఓటర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాత్రి పది గంటల వరకూ పోలింగ్

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో అనేక పోలింగ్ బూత్‌లలో రాత్రి 10 గంటల వరకూ పోలింగ్ జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల సత్రం బడి 204 పోలింగ్ బూత్‌లో రాత్రి 9 గంటలకు కూడా పోలింగ్ కొనసాగుతూనే ఉంది. కంచికచర్ల ఎంపియుపి స్కూల్లోని 204 బూత్‌లో రాత్రి తొమ్మిది గంటల సమయానికి ఇంకా 140 మంది ఓట్లు వేయాల్సి ఉంది. మరో గంట వరకు ఓటింగ్ కొనసాగే అవకాశం ఉంది.

స్ట్రాంగ్ రూమ్‌లకు ఇవిఎంలు
భారీ బందోబస్తు ఏర్పాటు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, ఇబ్రహీంపట్నం : సాధారణ ఎన్నికలకు సంబంధించి ఇవిఎంలు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకుంటున్నాయి. కృష్ణాజిల్లాకు సంబంధించి మచిలీపట్నంలోని కృష్ణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేశారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి ఇబ్రహీంపట్నంలోని నిమ్రా, నోవా కళాశాలకు చేరుస్తున్నారు. ఆదివారం రాత్రి కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మచిలీపట్నంలోని కృష్ణ విశ్వవిద్యాలయంలో మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ, పామర్రు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రాలు, కౌంటర్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో పోలింగ్ అనంతరం ఈవీఎంలతో పోలింగ్ సిబ్బంది రిసెప్షన్ కేంద్రాలకు చేరుకుని వారు అప్పగించే ఈవీఎంలు తీసుకొని స్ట్రాంగ్ రూముల్లో భద్రపర్చాల్సిన ప్రక్రియ, నిబంధనలను కలెక్టర్ వివరించారు. ఈవీఎంలతోపాటు భద్రపరచాల్సిన నివేదికలు, వాటిని ఉంచే కవర్లు తదితర అంశాలను కలెక్టర్ వివరించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల మేరకు ఈవీఎంలు రిసీవ్ చేసుకుని స్ట్రాంగ్ రూములలో భద్రపరచవలసి ఉంటుందన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు స్క్రూటినీ చేసే నివేదికలు గల కవర్లు వేరుగా ట్రంక్ బాక్సులలో భద్రపరచాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ అనంతరం వచ్చే వాహనాలు పార్కింగ్ స్థలాల్లో ఏర్పాటుచేసిన లైటింగ్ పరిశీలించారు. అర్ధరాత్రికి చేరుకునే సిబ్బందికి ఆహార ఏర్పాట్లు పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు పడకుండా తిరిగి వారి ఇళ్లకు వెళ్లేందుకు కేయూ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ ఏర్పాట్లు పరిశీలించి, తగిన బస్సులు సిద్ధం చేయాలన్నారు. డిఆర్వో కే చంద్రశేఖర రావు, బందరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ ఎం వాణి, పెడన రిటర్నింగ్ అధికారి పి వెంకటరమణ, అవనిగడ్డ రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం, పామర్రు రిటర్నింగ్ అధికారి శ్రీదేవి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ(ఆర్టీసీ) తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం నిమ్రా, నోవా కళాశాలల స్ట్రాంగ్ రూంలకు ఇవిఎంలను తరలించే పనిలో సిబ్బంది ఉన్నారు. వీటిని భద్రపరిచే ఏర్పాట్లను రిటనింగ్ అధికారి సంపత్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. ఆయా కళాశాలల వద్ద భారీ ఎత్తున ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు. భద్రతను కట్టుదిట్టం చేశారు. బూత్‌ల వారీగా ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం వివరాలు
(ఉదయం 9, 11, మధ్యాహ్నం 1, 3, 4, సాయంత్రం 5, 6 గంటలకు శాతాల్లో)

నియోజకవర్గం	9 గం	11 గం	1 గం	3 గం	4 గం	5 గం	6 గం	2019	2014
1.తిరువూరు	10.00	18.30	39.78	59.02	62.16	74.03	79.28	86.07	86.60
2.విజయవాడ పశ్చిమ	11.00	23.00	37.00	51.30	54.20	58.05	68.30	66.17	64.01
3.విజయవాడ సెంట్రల్	08.09	23.01	37.12	50.33	55.66	60.04	68.15	65.73	65.20
4.విజయవాడ తూర్పు	12.00	26.67	42.30	55.38	60.11	66.07	69.11	67.50	65.87
5.మైలవరం	06.00	19.00	41.00	55.00	62.00	71.00	78.00	89.60	85.29
6.నందిగామ	04.46	20.55	36.19	59.15	60.00	70.18	72.72	88.01	84.96
7.జగ్గయ్యపేట	11.00	17.45	44.70	63.10	69.70	76.72	78.20	89.53	89.00
జిల్లా మొత్తం	**08.95**	**21.39**	**39.69**	**55.71**	**60.55**	**67.44**	**73.39**	**78.94**	**77.28**

మైలవరం నియోజకవర్గంలో ఇవిఎంలను తీసుకెళుతున్న సిబ్బంది

కృష్ణాజిల్లాలో నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం వివరాలు

నియోజకవర్గం	9 గం	11 గం	1 గం	3 గం	4 గం	5 గం
గన్నవరం	10.00	22.85	38.63	55.79	59.52	70.61
గుడివాడ	09.00	21.30	48.40	58.60	64.49	73.50
పెడన	12.70	29.70	48.36	64.04	65.44	77.86
మచిలీపట్నం	10.49	25.71	45.45	57.06	57.96	69.74
అవనిగడ్డ	10.74	26.97	46.34	62.11	66.21	77.56
పామర్రు	12.42	29.97	48.29	64.51	72.21	78.25
పెనమలూరు	10.98	26.50	43.01	57.11	58.94	70.53
జిల్లాలో మొత్తం	**10.8**	**25.84**	**45.49**	**59.88**	**63.53**	**73.53**

మచిలీపట్నంలో స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్

పలుచోట్ల ఘర్షణలు... ఉద్రిక్తతలు

యార్లగడ్డ వెంకట్రావు అనుయాయుల మధ్య తోపులాట జరిగింది. ఇటు వంశీ, అటు యార్లగడ్డ తమ తమ కార్లలో ఉండగానే ముస్తాబాద ఫ్లైవోవర్ వద్ద ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరిపై ఒకరు చెప్పులు, రాళ్లు విసురుకున్నారు. ఇరువైపుల వారికి పోలీసులు సర్దిచెప్పారు. అలాగే గన్నవరంలో వైసిపి, జనసేన నేతల మధ్య ఘర్షణ జరిగింది. వైసిపి నేత గోసుల శివభారత్ రెడ్డి బాపులపాడు జడ్‌పి హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో జనసేన ఏజెంట్లను బయటకు పంపుతున్నారని జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ ఇద్దరు నేతల మధ్య తీవ్ర వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి. పోలీసులు వారికి సర్దిచెప్పి అక్కడి నుంచి పంపివేశారు. మోపిదేవి మండలం మోపిదేవిలంక గ్రామంలో వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు ఇరువైపుల వారిని చెదరగొట్టారు. ఈ ఘటనల్లో గాయపడిన వారిని అసుపత్రికి తరలించారు. పెనమలూరు నియోజకవరం వణుకూరులో వైసిపి కార్యకర్త ఆరేపల్లి శ్రీకాంత్ కానిస్టేబుల్‌పై దాడి చేశాడు. పోరంకి నిడమానూరు జడ్‌పి హైస్కూల్ వద్ద కార్మిక నగర్, పామర్రు 155,156 బూత్‌ల వద్ద ఈ రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. పోలీసుల జోక్యంతో ఘర్షణలు సద్దుమణిగాయి. మచిలీపట్నం సర్కిల్‌పేట పోలింగ్‌కేంద్రం వద్ద టిడిపి కార్యకర్త పామర్తి రాజాపై వైసిపి శ్రేణులు దాడి చేశారు.

కౌన్సిలర్ భర్తపై టిడిపి శ్రేణుల దాడి

జగ్గయ్యపేట చెరువు బజార్ బిసి కమిటీ హాల్ బూత్ వద్ద 16 వార్డు కౌన్సిలర్ తన్నీరు నాగమణి భర్త తన్నీరు నాగేంద్ర ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను ప్రలోభ పరుస్తున్నాడని భావించిన టిడిపి అభ్యర్థి శ్రీరాం తాతయ్య అనుచరులు ఆయనపై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న సామినేని ఉదయభాను సోదరి చాముండేశ్వరి సంయమనం పాటించాలని ప్రయత్నించగా, ఇరువైపుల వారి తోపులాటలో ఆమె కింపడిపోయారు. ఈ ఘటనను నిరసిస్తూ కౌన్సిలర్ తన్నీరు నాగమణి, చెరువు బజారుకు చెందిన వైసిపి నాయకులు రోడ్లపై బైఠాయించారు. దాడి చేసిన టిడిపి కార్యకర్తలున కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి రెండు పార్టీల వారిని చెదరగొట్టారు. పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది. ఆ ప్రాంతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓట్లు వేసిన గవర్నర్, సిఇసి, జిల్లా ఎన్నికల అధికారి

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని రైల్వే ఫంక్షన్ హాల్ పోలింగ్ కేంద్రంలో సోమవారం పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే పోలింగ్ కేంద్రంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, పి ప్రశాంతి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన సిపి రామకష్ణ

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలింగ్ ప్రక్రియను జిల్లా పోలీసు కమిషనర్ (సిపి) పిహెచ్‌డి రామకృష్ణ సోమవారం పరిశీలించారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కష్ణలంక, మాచవరం, సత్యనారాయణపురం, అజిత్ సింగ్ నగర్, నున్న, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను నగర పోలీసు కమిషనర్ సందర్శించి, పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయా పోలింగ్ బూత్‌లో బందోబస్త్ విధులు నిర్వహిస్తున్న అధికారులను, సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పలు సూచనలు, సలహాలిచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించి ప్రజలందరూ వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సి.పి కోరారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకష్ణ మాట్లాడుతూ..... పారదర్శక, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ఓటింగ్ జరుగుతున్న సరళిని, పరిస్థితులను సమీక్షిస్తూ, రద్దీ అధికముగా ఉండే ప్రాంతాలతో పాటుగా, పలు ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండటం కోసం సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. 100 మీటర్ల పరిధిలో ఓటు వేసిన వారు మినహా ఇతరులు ఎవరు ఉండకూడదన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటేసేందుకు అవకాశం కల్పించేలా లైన్ క్రమ పద్ధతిలో మెయింటైన్ చేయాలన్నారు. ఎవరైనా అభ్యర్థులు పోలింగ్ సరళిని చూడటానికి వస్తే ఒక్కరిని మాత్రమే లోనికి అనుమతించాలన్నారు. ఇతరులను ఎవ్వరిని లోనికి అనుమతించ రాదన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అనంతరం ఈ.వి.ఎం.లను బద్రపరచు కేంద్రాలు అయిన నోవా, నిమ్రా కళాశాలలను పరిశీలించిన పోలీసు కమిషనర్ అధికారులకు , సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సెంట్రల్‌లో పెరిగిన పోలింగ్ శాతం

- **సమయం ముగిసినా క్యూలైన్లలో బారులు**
- **రాత్రి తొమ్మిది గంటల వరకు సాగిన పోలింగ్**

ప్రజాశక్తి-విజయవాడ: చిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రోడ్ షో సందర్భంగా సిఎం జగన్‌పై రాయి దాడి సెంట్రల్ నియోజకవర్గంలోనే చోటు చేసుకోవడం, ఈ నియోజకవర్గం వైసిపి అభ్యర్థికి కూడా కంటికి దెబ్బతగలడం, అటు వైసిపి, టిడిపి అభ్యర్థులు, ఇరుపార్టీల నడుమ పోలింగ్‌కు ముందు వరకూ కూడా కొద్ది రోజుల పాటు ఒకరిపై ఒకరు రెచ్చగొట్టుకునే రీతిలో వివాదాస్పదన వ్యాఖ్యలు, కేసుల వరకు వెళ్లిన నేపథ్యంలో ఎన్నికల సంఘం భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసింది. ఈ సారి సెంట్రల్ నియోజకవర్గంలో పోలింగ్ శాతం పెరిగింది. పోలింగ్ సమయం ముగిసిన సాయంత్రం ఆరు గంటల తరువాత కూడా పోలింగ్ బూత్‌ల్లో ఓటు వేసేందుకు ఓటర్లు వందల సంఖ్యలో బారులు తీరి ఉండటం గమనార్హం. ఓటు ప్రాధాన్యతపై అవగాహన రావడం, ఓటు వేయాలనే ఆసక్తి, పట్టుదల సగటు ఓటర్లలో కనిపించింది. దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా పోలింగ్ ప్రారంభం కావాల్సిన ఉదయం 7 గంటల లోపే ఆయా పోలింగ్ బూత్‌ల ముందు ఓటర్లు బారులు తీరి ఉండటం గమనార్హం. ఉదయం 7-8 గంటల మధ్యలోనే వందల సంఖ్యలో ఓటర్లు క్యూలైన్లలో వచ్చి నిలుచున్నారు. అంతేగాక పోలింగ్ ముగిసిన సాయంత్రం 6 గంటల తరువాత కూడా సింగ్‌నగర్ ఏరియాలోని ఆరేడు డివిజన్లలో పోలింగ్ బూత్‌ల్లో ఓటు కోసం ఓటర్లు బారులు తీరి ఉండటం గమనార్హం. రాత్రి 9 గంటల వరకు కూడా పలు పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగినట్లు అధికారులు వివరించారు.

పెరిగిన పోలింగ్ శాతం

సెంట్రల్ నియోజకవర్గంలో గతంతో పోల్చుకుంటే ఈ సారి పోలింగ్ శాతం పెరిగింది. 2019 ఎన్నికల్లో 65.73 శాతం పోలింగ్ నమోదవ్వగా ఈ ఏడాది సాయంత్రం 6 గంటల వరకు 68.15 శాతం పోలింగ్ నమోదైంది. సోమవారం జరిగిన పోలింగ్ సరళి పరిశీలిస్తే...ప్రతి గంటకు పోలింగ్ భారీగా పెరిగింది. పోలింగ్ ప్రారంభమైన ఉదయం రెండు గంటల తరువాత (9 గంటలకు) విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 8.09 శాతం, 11 గంటలకు 23.01 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 37.12 శాతం, సాయంత్రం 3 గంటలకు 50.33 శాతం, సాయంత్రం 4 గంటలకు 55.66 శాతం, ఆ తరువాత ఐదు గంటలకు 60.04 శాతం, ఆరు గంటలకు 68.15 శాతం పోలింగ్ నమోదైంది.

గన్నవరం నియోజకవర్గంలో టిడిపి, వైసిపి బాహాబాహీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో సోమవారం జరిగిన పోలింగ్ సమయంలో వివిధ గ్రామాల్లో టిడిపి, వైసిపి వర్గాలు బాహాబాహి తల పడ్డాయి. ముస్తాబాద సూరంపల్లి గ్రామాల్లో వైరీవర్గాలు చెప్పులు, రాళ్లు విసురుకున్నాయి. వైయస్ఆర్ సీపీ అభ్యర్థి వల్లభనేని వంశీ తన అనుచరులతో కలిసి ముస్తాబాద వెళుతుండగా మార్గమధ్యలో సూరంపల్లి ఫ్లై ఓవర్ వద్ద టిడిపి యువకులు అడ్డుతగిలారు. వైసిపి,టిడిపి వర్గాలు బహాబహీ తలపడేందుకు సిద్ధమయ్యాయి. చెప్పులు విసురుకొన్నారు. కొంతమంది రండిరా చూసుకుందాం అంటూ కేకలు వేశారు. ఒకపక్క ఎమ్మెల్యే వంశీ, మరోపక్క యార్లగడ్డ వెంకట్రావు జిందాబాద్ అంటూ పెద్దగా నినాదాలు చేశారు. పరిస్థితి విషమిస్తుందన్న తరుణంలో అక్కడకు చేరుకున్న గన్నవరం సీఐ. ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వైరీవర్గాలను తరిమికొట్టారు. ఇరువర్గాల నాయకులను కలిసి వెళ్లిపోవాలని చెప్పడంతో ఎవరికి వారు వెళ్ళిపోయారు. అయితే యార్లగడ్డ వెంకట్రావు ముస్తాబాద్ హైస్కూల్లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించేందుకు తన అనుచరులతో కలిసి వచ్చారు.

సూరంపల్లి ఫ్లైఓవర్ వద్ద గొడవ పడుతున్న టిడిపి, వైసిపి శ్రేణులు

ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

వంశీని అడ్డుకున్న విషయం తెలుసుకున్న ఆయన వర్గీయులు అప్పటికే ముస్తాబాద్ స్కూలు వద్దకు చేరుకున్నారు. వైసిపి నాయకులు, కుర్రాళ్లు వెంకట్రావు కాన్వాయిని అడ్డుకొని వెళ్లడానికి వీల్లేదు అంటూ గొడవ చేశారు. దీనికి వెంకట్రావు వర్గీయులు గట్టిగా సమాధానం చెప్పడంతో ఇరువర్గాలు చూసుకున్నారు. వెంకట్రావు గట్టిగానే ఎదురు తిరిగారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ వర్గీయులు టిడిపి, జనసేన కు చెందిన కొంతమందిని చితకబాదారు. పోలీసులు వెంకట్రావును సర్దుబాటు చేసి కారులో ఎక్కించి పంపేశారు. ఇదిలా ఉండగా వంశీ కానవాయితో కేసరపల్లి గ్రామం వెళ్లారు. అప్పటికే అక్కడ ఉన్న టిడిపి నాయకులు ఆయన రావడం గమనించి పక్కకు వెళ్లిపోయారు. కాసేపు హడావుడి చేసిన వంశీ గన్నవరం వచ్చారు. ఇక్కడ సేమ్ పరిస్థితి. ఈ క్రమంలో ఒక గంట పాటు ఉన్న వంశీ తర్వాత కార్లతో విజయవాడ రూరల్ మండలానికి వెళ్లిపోయారు. మల్లవల్లి గ్రామంలో టిడిపి సీనియర్ నేత ఆళ్ల గోపాలకష్ణ పై వైసీపీ కార్యకర్తలు దాడి చేసి చొక్కా చింపేశారు. పోలింగ్ బూత్ వద్ద జరిగిన గొడవ తోపులాట వరకు దారితీసింది. కేసరపల్లి, ప్రసాదంపాడు, తేలప్రోలులో కూడా టిడిపి, వైసిపి నాయకుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.

ఎంతో ఆనందంగా ఉంది

- మొదటి సారి ఓటు వేసిన అఖిల్‌సాయి

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడాలని ఆలోచించి ఓటు వేశా. గన్నవరం రాయ నగర్‌కు చెందిన టి అఖిల్ సాయి మొదటిసారిగా ఓటు వేశారు. ఈ సంద ర్భంగా అఖిల్ మాట్లా డుతూ మొదటిసారిగా ఓటు వేయడం చాలా థ్రిల్లింగ్‌గా ఉందన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం జరిగిన ఎన్నికలలో మచిలీపట్నం నియోజక వర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్నారు. మచిలీపట్నం హిందూ కళాశాలలో ప్రస్తుత అధికార పార్టీ శాసన సభ్యులు పేర్ని .వెంకట్రామయ్య భార్య జయసుధ, వైకాపా తరుపున బరిలో ఉన్న అభ్యర్థి పేర్ని.కృష్ణమూర్తి, అలాగే టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర సర్కిల్ పేటలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ లో ఏర్పాటు చేసిన 116వ నెంబర్ పోలింగ్ బూత్ లో రవీంద్ర ఆయన సతీమణి నీలిమ, కుమారుడు పునీత్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ మతిన్ ఇంగ్లీష్ పాలెం ఉర్దూ పాఠశాలలో ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.

బందరులో ఓటు వేసిన ఎంఎల్ఎ పేర్ని నాని కుటుంబం

బారులు తీరిన ఓటర్లు

- చెదురుమొదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం
- రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

ప్రజాశక్తి - గుడివాడ : సార్వత్రిక ఎన్నికలు గుడివాడ నియోజకవర్గంలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద పోటెత్తారు. నియోజకవర్గ వ్యాప్తంగా 75.40 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటర్లు బారులు తీరారు. 2019 ఎన్నికల్లో 66 శాతం నమోదు కాగా.. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం భారీగా పెరగడం విశేషం. ఎన్నికలు సజావుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రతి బూత్ వద్ద పోలీస్ పికెటింగ్‌ను ఏర్పాటు చేసారు. ఓటింగ్ ముగిసే సమయానికి గుడివాడ నియోజకవర్గంలో ఎన్నికల్లో 75.40 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారుల అంచనా. స్థానిక ఎన్టీఆర్ కాలనీ, ఇందిరానగర్ కాలనీ, కార్మికనగర్, నాగవరప్పాడు, తదితర ప్రాంతాలలో రాత్రి 7గంటలు అయినా కొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి బారులు తీరి ఉన్నారు. అయితే ఎన్నికలు రాత్రి ఎంత సమయం అయినా ఓటర్లు ఓటు వేసేందుకు అధికారులు అనుమతి ఇచ్చి ఓటర్లుకు స్లిప్‌లు అందజేశారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

2024 సార్వత్రిక ఎన్నికలలో గుడివాడ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు (వైకాపా) కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాములు స్థానిక రాజేంద్రనగర్‌లో టౌన్ హైస్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు ప్రత్యేకంగా ఎన్నికల సరళిని పరిశీలించారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని 38 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక శాతం ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా క్యూలైన్లలో గంటల తరబడి నిలబడి ఓటును వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో వేచి ఉన్నారు. బద్రిరాజుపాలెం గ్రామంలో 19 నెంబర్ బూత్ లో ఎలక్షన్ నిర్వహణకు ఏర్పాటు చేసిన ఈవీఎం మూడు గంటలసేపు మొరాయించింది. తోట్లవల్లూరు లోని పదవ బూత్ లో ఈవీఎం గంటన్నరసేపు, బొడ్డపాడులోని రెండు ఈవీఎంలు మొరాయించి ఓటర్లకు ఇబ్బంది కలిగించాయి. టెక్నికల్ సిబ్బంది రిపేర్ చేసిన అనంతరం ఓటింగుకు వినియోగించారు. గురువిందపల్లి, భద్రిరాజు పాలెం, తోట్ల వల్లూరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద వైసిపి, టిడిపి కార్యకర్తలు మధ్య వాగ్వాదాలు చోటు చేసు కున్నాయి.

ప్రజాశక్తి-గన్నవరం : సోమవారం ఉదయం ఏడు గంటలకు నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో పోలింగ్ ప్రారంభం కాగా అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించడంతో గంట ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. సగటున 78 శాతం అవుతుందని భావిస్తున్నారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో బూతు నెంబర్ 128 లో ఓటర్లు పెద్ద ఎత్తున తరలి రావడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగింది. కట్టుబడిపాలెం లో కూడా 7.50 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామంలో పోలింగ్ రాత్రి 8.05 గంటల వరకు జరిగింది. విజయవాడ రూరల్, గన్నవరం బాపులపాడు మండల్లాలో రెండు పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోలింగ్ బూత్ల వద్ద హడావిడి చేశారు. కేసరపల్లి గ్రామంలో టిడిపి నాయకులు పొట్లూరి బసవరావు ఇంటి వద్ద వంశీ హడావిడి చేశారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉ య్ ం న్యా ర ్ ం పట్టణం, మండల పరిధిలో సోమవారం ఉద్రిక్తల మధ్య పోలింగ్ జరిగింది. పట్టణ పరిధిలో సీబీఎం స్కూల్, జిల్లాపరిషత్ హైస్కూల్, ఏజీఅండ్‌ఎస్ కళాశా ల పోలింగ్ కేంద్రాలలో కొన్ని బూత్లలో ఈవీఎంలు మొరాయించడంతో అరగంటకు పైగా ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం కావడంతో ఓటువేసేందుకు వచ్చిన వారితో పొడవాటి క్యూలు ఏర్పడ్డాయి చినఓగిరాల, ఆనందపురం, ఉ య్యూరులో కొన్నిబూత్లలో సాయంత్రం 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పెద ఓగిరాల, బోళ్లపాడు గ్రామల్లో వైసీపీ శ్రేణులు తెలుగుదేశం నాయకులపై దౌర్జన్యానికి దిగి దాడులకు పాల్పడ్డారు.

గుడివాడలో బారులుతీరిన ఓటర్లు

తోట్లవల్లూరులో బారులు తీరిన ఓటర్లు

గన్నవరం మండలంలో కటుబడిపాలెంలో రాత్రి 7:30 కూడా ఓటు వేస్తున్న ఓటర్లు

ప్రజాస్వామ్యం లేదు.. అంతా డబ్బే

- సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం : సార్వ త్రిక ఎన్నికల్లో భాగంగా గన్న వరం నియోజకవర్గంలో జరి గిన పోలింగ్ చూస్తే ప్రజా స్వామ్యం కని పించలేదు.. అంతా డబ్బు వరవడే కనిపించిందని సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు అన్నారు. ఉదయం ఏడు గంటలకి ఓటు హక్కు ముస్తా బాద్ హైస్కూల్లో వినియోగిం చుకున్నారు. ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు సకాలంలో వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని, అభివద్ధి సంక్షేమ చేసేవారిని, జనం కోసం పోరాడే వారిని గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. ప్రజాస్వామ్యానికి ఓటు ఎంతో ముఖ్యమని అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈసారి గన్నవరం నియోజకవర్గంలో వేలాది రూపాయలు పంపిణీ చేయడం వల్ల ప్రజాస్వామ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని పేర్కొన్నారు.

బారులు తీరిన ఓటర్లు

ఓటు వేసేందుకు క్యూలో నిల్చున కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ

క్యూలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికలు - 2024 సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సతీసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన నగరంలోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ బూత్ నంబర్ 53లో ఆయన సతీసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో క్యూ లైన్ లో కాకుండా ముందుకు వెళ్లి ఓటు వేయాలని వరుస క్రమంలో ఉన్న ఇతర ఓటర్లు కలెక్టర్ ను కోరినప్పటికీ ఆయన స్వయంగా క్యూలైన్ లో నిలబడి ఓటువేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా విలువైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు.

ఓటు వేసిన పాటూరు రామయ్య

ప్రజాశక్తి-చల్లపల్లి : సాధారణ ఎన్నికలలో సోమవారం జరిగిన మచిలీపట్నం పార్లమెంటు, అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లిలో మాజీ శాసనసభ్యులు పాటూరు రామయ్య ఓటు హక్కును వినియోగించుకున్నారు. చల్లపల్లి ఎస్ ఆర్ వై ఎస్ పి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు

ఓటు వేసిన శతాధిక వృద్ధురాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం లోని వెన్నూతల గ్రామంలో ఓ వృద్ధురాలు వీల్ చైర్‌లో వచ్చి ఓటు హక్కు వినియో గించుకున్నారు. సిపిఎం నాయకులు తెల్లాకుల వెంకట లక్ష్మణస్వామి మాతృ మూర్తి వీర్ల వెంకమ్మ ఓటు హక్కును వినియో గించుకున్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
14 మే 2024

ఓటు వేసేందుకు వెళ్తున్న గుడివాడ ఎంఎల్ఎ కొడాలి నాని కుటుంబసభ్యులు

విజయవాడలో పోలీసులకు సూచనలిస్తున్న అధికారులు

పెనుగంచిప్రోలులో...

పసిబిడ్డతో ఓటు వేసేందుకు వచ్చిన మహిళ

ప్రశాంతంగా పోలింగ్

ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పోలింగ్ చిన్నచిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఓటు వేసేందుకు ప్రజలు ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలకు రావడంతో చాలా పోలింగ్ కేంద్రాల్లో జనజాతర కనిపించింది. అభ్యర్థులు వారి కుటుంబసభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలుచోట్ల ఈవిఎంలు మొరాయించడంతో కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. కృష్ణాజిల్లా గన్నవరంలో ఎంఎల్ఎ వంశీ, టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వర్గీయులు బాహాబాహీకి దిగారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు, జి.కొండూరు మండలం, మైలవరం మండలం గణపవరంలో స్వల్ప ఉద్రిక్తతలు చోటు చేసుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని చెదరగొట్టారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో అనేక పోలింగ్ బూత్‌లలో రాత్రి 10 గంటల వరకూ పోలింగ్ జరిగింది.

మచిలీపట్నంలో బారులు తీరిన ఓటర్లు

యనమలకుదురులో ఓటు వేసిన మంత్రి జోగిరమేష్ కుటుంబం

బందరులో బారులు తీరిన ఓటర్లు

బందరులో ఓటింగ్ సరళి పరిశీలిస్తున్న ఎస్‌పి నయీం అజ్మీ

గన్నవరంలో బారులు తీరిన ఓటర్లు

బందరులో ఓటు వేసిన టిడిపి అభ్యర్థి కొల్లు రవీంద్ర కుటుంబం

గుడ్లవల్లేరులో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

విజయవాడలో వికలాంగురాలితో ఓటు వేయిస్తున్న దృశ్యం


పెనుగంచిప్రోలులో...

జగ్గయ్యపేటలో మొరాయించిన ఈవిఎంతో తిప్పలు

విజయవాడలోని ఓ పోలింగ్ బూత్ వద్ద ఓటర్లు

మైలవరంలో ఘర్షణలో గాయపడిన ఓటరు

విజయవాడలో ఓ పసిబిడ్డతో కలసి ఓటు వేసేందుకు వచ్చిన మహిళ

విజయవాడలోని ఓ పోలింగ్ బూత్ వద్ద ఓటర్లు

అవనిగడ్డలో ఓటు వేసిన సింహాద్రి రమేష్,

పామర్రులో ఓటు వేసిన ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్

చల్లపల్లిలో ఓటు వేసిన పాటూరు రామయ్య

గన్నవరంలో ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కృష్ణ

గుడివాడలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు, అనారోగ్య బాధితుడు

వెంటిలేటర్‌పై ఉండి ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి

ఎన్‌టిఆర్ జిల్లా గణపవరంలో...

మైలవరంలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు

కంచికచర్లలో ఓటు వేసేందుకు నిల్చున్న ఓటర్లు

ఎంఎల్ఎ వంశీ దంపతులు


యార్లగడ్డ వెంకట్రావు దంపతులు

పెనమలూరు కాంగ్రెస్ అభ్యర్థి సుబ్రహ్మణ్యం

అవనిగడ్డ కాంగ్రెస్ అభ్యర్థి అందే శ్రీరామ్మూర్తి

బందరు కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్

కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి

అవనిగడ్డలో ఓటు వేసిన బుద్ధప్రసాద్ కుటుంబం

గుడివాడలో ఓటు వేస్తున్న కొడాలి నాని


ఉయ్యూరులో

నందిగామలో ఓటు వినియోగించుకునేందుకు వస్తున్న వృద్ధుడు

మురిసిన పోలింగ్

పలుచోట్ల కొన్ని ఇబ్బందులు, ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగానే ముగిసింది. ఉదయం చాలా బూత్‌లలో 6 గంటలకే ప్రారంభమవ్వాల్సిన పోలింగ్ ప్రక్రియ ఇవిఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ప్రారంభమై ఆలస్యంగా ముగిసింది. కొన్ని చోట్ల తాగునీరు, టెంట్లను సరిగా ఏర్పాటు చేయకపోడంతో కొంత ఓటర్లలో అసహనం వ్యక్తమైంది. కొత్తగా ఓట్లు వచ్చిన యువత ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలుచోట్ల ప్రముఖులు, పలువురు అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఒకరిపై ఒకరు దాడి

ప్రజాశక్తి - మైలవరం : వైసిపికి చెందిన బూత్ ఏజెంట్‌పై టిడిపి వర్గీయులు దాడి చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని గణపవరం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సేకరించిన, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గణపవరం గ్రామంలోని పోలింగ్ కేంద్రం 57వ బూత్ వద్ద కొంతమంది టిడిపి వర్గీయులు గుమిగుడి ఓటర్లను ప్రభావితం చేస్తుండటంతో వైసిపికి చెందిన వర్గీయులు ఇంతమంది ఎందుకు ఉన్నారని ప్రశ్నించటంతో వారికి వీరికి మాట మాట పెరిగి తోపులాట జరిగింది. వైసిపి తరపున ఏజెంట్‌గా కూర్చున్న కొత్తపల్లి వెంకటేశ్వరరావు బయటకు వచ్చి ఇరు వర్గాలకు సర్ది చెప్పే ప్రయత్నం చేస్తుండగా అసభ్య పదజాలంతో టిడిపికి నంబూరి శ్యామ్ తదితరులు దూషిస్తూ కుర్చీలతో వెంకటేశ్వరరావుపై దాడి చేశారు. దీంతో తలకు తీవ్ర గాయం అయింది. దీంతో రెండు వర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ హరిప్రసాద్ ఇరు వర్గాల వారిని చెదరగొట్టారు. గాయపడిన వెంకటేశ్వరరావును మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దాడి చేసిన నంబూరి శ్యామును అదుపులోకి తీసుకున్నారు.

గుంటుపల్లిలో పాలడుగు దుర్గాప్రసాద్ కారుపై దాడి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టీడీపీ నేత పాలడుగు దుర్గాప్రసాద్ కారుపై గుంటుపల్లి జడ్‌పిహై స్కూల్ వద్ద దాడి జరిగింది. ఓటింగ్‌కు వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో కొంతమంది వచ్చి కారు అద్దాలు పగులగొట్టారు. దాడి సమయంలో పాలడుగు దుర్గాప్రసాద్ కారులో లేరు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని చర్యలు తీసుకోవడంతో సద్దుమణిగింది. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

కంచికచర్లలో ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన మహిళలు

ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా, పలుచోట్ల అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పలుచోట్ల ఈవీఎం మిషన్లు సీల్ వేయటం, వివిపాట్‌లు మాక్ పోలింగ్ తర్వాత జీరో చేయటంలో పలుచోట్ల సమయం తీసుకోవడంతో అక్కడక్కడ పోలింగ్ లేట్ అయింది. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయాన్నే ఎండ వేడి ఎక్కక ముందే ఓట్లు వేయాలనే కోరికతో పలు పోలింగ్ కేంద్రాల్లో ఉదయాన్నే ఓటర్లు బారులు తీరారు. ఉదయం లైన్లో వేచి ఉన్నవారు ఓటు వేసి బయటకు రావటానికి రెండు గంటల పైగా సమయం పట్టింది. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ వేగం అందుకుంది. స్థానిక పోలీసులతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రిజర్వ్ పోలీస్ బలగాలు పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించి ఉండటంతో ఎన్నికల ప్రశాంతంగా సజావుగా జరిగాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, తెలుగుదేశం కూటమి అభ్యర్థిని తంగిరాల సౌమ్య తదితర పార్టీల అభ్యర్థులు కంచికచర్ల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పలు చోట్ల వృద్ధులు వికలాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు అధికారులు అందించిన సమాచారం ప్రకారం నియోజకవర్గం మొత్తం మీద 72.72 శాతం ఓటింగ్ మాత్రమే నమోదయింది. కంచికచర్ల విజయ రాణి హైస్కూల్ బూత్ నెంబర్ 201లో రాత్రి 7 గంటలు దాటిన తర్వాత కూడా కూడా ఇంకా పోలింగ్ కొనసాగింది.

ప్రముఖుల ఓటింగ్

ప్రజాశక్తి - మైలవరం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో మైలవరంలో ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటుకు ఏకకాలంలో ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సోమవారం ఉదయం 7 గంటలకు మైలవరంలో పోలింగ్ ప్రారంభమైంది. ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి వసంత వెంకట కృష్ణప్రసాద్ కుటుంబ సమేతంగా నందిగామ నియోజకవర్గం, ఐతవరంలో ఓటు వేశారు. మైలవరం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, జమిందార్ ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్ ఎస్.వి.సుధాకరరావు తారకరామానగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు కుంటముక్కలలో, మైలవరంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి క్యూలో నిలబడి తన ఓటును వేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న సామినేని ఉదయభాను, నెట్టెం శ్రీ రఘురాం, శ్రీరామ్ రాజగోపాల్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జగ్గయ్యపేట పట్టణం మిట్టగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 64వ బూత్‌లో వైసిపి జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను, ఆయన సతీమణి సామినేని విమలభాను ఓట్లు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణంతోపాటు నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 34వ బూత్‌లో టిడిపి జగ్గయ్యపేట అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జగ్గయ్యపేట 51 బూత్‌లో ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్ ఓటు హక్కు వినియోగించు కున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న పట్టణ మున్సిపల్ చైర్మన్ దంపతులు

జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక 39వ పోలింగ్ బూత్‌లో పట్టణ ప్రథమ పౌరులు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ బూత్‌లు పరిశీలించిన విజయవాడ పోలీస్ కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణం, మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను సోమవారం సాయంత్రం విజయవాడ పోలీస్ కమిషనర్ పీహెచ్డీ రామకష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్యూలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం ఇవ్వాలని తెలిపారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్ నరేంద్ర సింగ్ బాలి

సాధారణ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నరేంద్ర సింగ్ బాలి, తహశీల్దార్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన బలుసుపాడు గ్రామంలోని ఎంపియుపి పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు చేశారు.

ఇరు పార్టీ వర్గాల మధ్య గొడవ నందిగామ ఏసీపి డాక్టర్ రవికిరణ్ పోలీస్ సిబ్బంది జోక్యం

పట్టణం చెరువు బజార్లోని పోలింగ్ బూత్ నెంబర్ 33 బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద ఇరుపార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగాయి. దీనితో పోలీసుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది. ఘర్షణలు జరగకుండా నందిగామ ఎసిపి డాక్టర్ రవి కిరణ్, పోలీస్ బృందం మరలా ఘర్షణలు జరగకుండా 33 పోలింగ్ బూత్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు

మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 15వ పోలింగ్ బూత్‌లో ఈవీఎంలు మొరాయించాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావలసిన ఓటింగ్ 9 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరగలేదు. దీంతో టెక్నీషియన్లు వచ్చి ఈవీఎంలను సరి చేయటంతో 9 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. పట్టణంలోని 35వ పోలింగ్ బూత్ మిట్టగూడెంలో ఈవీఎం మొరాయించటంతో పోలింగ్ ప్రక్రియ కొద్ది సేపు నిలిచిపోయింది. ప్రారంభ సమయానికి పోలింగ్ ప్రక్రియ జరగకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పాలయ్యారు. కమల థియేటర్ ఎంపిపియస్ స్కూలు సీతారామపురం 37, 38 పోలింగ్ బూత్‌లలో ఈవియంలు మొరాయించడంతో ఓటర్లు విజయవాడ మెయిన్ రోడ్డుకు బారులు తీరారు. పట్టణంలోని దుర్గాపురం ఎంపిపిఎస్ స్కూలు 53 పోలింగ్ బూత్‌లలో ఈవియంలు మొరాయించడంతో ఓటర్లు గంటల తరబడి ఎండకి బారులు తీరారు. గౌరవరంలో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ఎన్నికల సరళిని మండల పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, ఇతర నాయకులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్ పర్యవేక్షించారు. అనంతరం పోలింగ్ బూత్ అవతల విజయవాడ పార్లమెంటు సభ్యుడిగా కేశినేని శివనాథ్ చిన్నికి బ్యాలెట్ నమూనాలో వ.నెం 1 సైకిల్ గుర్తుపై జగ్గయ్యపేట అసెంబ్లీకి పోటీ చేస్తున్న శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకి బ్యాలెట్ నమూనాలో వ.నెం 4 సైకిల్ గుర్తుపై వేయాలని డమ్మీ బ్యాలెట్‌తో ఓటర్లకు అవగాహన కల్పించారు. తక్కలపాడులో మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ 2లో వీల్ చైర్‌లో వచ్చి వద్ధుడు భైరబోయిన వెంకటేశ్వర్లు ఓటు హక్కు వినియోగించుకున్నాడు.

మండలంలో జుజ్జూరు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వేర్ నరేందర్ సింగ్ బాలి పోలింగ్ పరిశీలన

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో జుజ్జూరు మండల కేంద్రంలో పోలింగ్ బూత్ నెంబరు 152, 153, 154 గల పోలింగ్ బూత్‌లు పరిశీలించారు. పోలింగ్ సిబ్బందితో పోలింగ్ జరిగిన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మైలవరం నందిగామ జగ్గయ్యపేట అసెంబ్లీ వర్గాల ఎన్నికల వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు గత రెండు నెలల నుండి అధికారులు, సిబ్బంది చక్కటి పాత్ర నిర్వహించి విజయవంతంగా నిర్వహించి వారు పోలింగ్ సిబ్బందితో పాటు మీడియా పాత్ర ఎన్నికలు విజయవంతం కావటానికి తోడ్పాటు పడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ తోపాటు పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలంతా కూడా మార్పును కోరుకుంటున్నారు మైలవరం ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత కష్ణ ప్రసాదు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరంలో జరుగుతున్న కొండపల్లి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచార సరళిని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా స్పందన చాలా బాగుందని ప్రజలంతా మార్పు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఓటింగ్ సరళి బాగా పెరుగుతుందని ప్రకృతి కూడా ఇందుకు సహకరించడం శుభ పరిణామమని తెలిపారు.

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నియోజకవర్గంలో ఓటర్లు పోలింగ్ ప్రారంభమైన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా తిరువూరు పట్టణంలో కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలో ఉండి ఓటు వేసి బయటకు వచ్చిన వారు అమ్మయ్యా... యుద్ధంలో విజయం సాధించినట్లుగా ఉందని తోటీ ఓటర్ల ముందు వాపోయారు. కొన్ని కేంద్రాల్లో వివిఎంలు నత్తనడకన సాగు తుండటంతో పోలింగ్ మందకొడిగా సాగింది. మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద సైకిల్ ఓటు వేయమని టిడిపి వాళ్ల ప్రచారం చేస్తున్నారనీ వైసిపి నాయకులు గొడవచేయటంతో పోలీసులు వారిని అక్కడ నుండి పంపారు. నియోజకవర్గంలో రాత్రి గంటలకు 81.21 శాతం ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారిణి మాధవి తెలిపారు.

వీరులపాడు : ఉదయం ఆరు గంటల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర పెద్ద ఎత్తున బారులు తీరారు. ముఖ్యంగా మహిళ పోలింగ్ కేంద్రాలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల దగ్గర గంటలు తరబడి వెయిట్ చేసి తమ ఓటును వినియోగించుకున్నారు. అన్నవరం చౌటుపల్లి జమ్మవరం పలు పోలింగ్ కేంద్రాల్లో ఈఎంలు సక్రమంగా పని చేయకపోవడం వల్ల జరగాల్సిన టైం కంటే గంట సమయం ఆలస్యంగా పోలింగ్ యంత్రాలు పనిచేసే మండలంలో స్వల్ప సంఘటన తప్ప ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు బందోబస్తు ప్రజలకు అసౌకర్యం కలకుండా ప్రజలతో ఎన్నికల సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని అన్నారు

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత కూడా ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

13 కెసియల్ 3 కంచికచర్ల లో ఒక పోలింగ్ కేంద్రంలో రాత్రి 9 గంటలకు కూడా ఓటు వేసేందుకు క్యూ లైన్ లో ఉన్న జనం..

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామంలో సత్రం బడిలో ఏర్పాటు చేసిన 204 పోలింగ్ బూత్‌లో సోమవారం రాత్రి 9 గంటల సమయంలో కూడా పోలింగ్ కొనసాగుతూనే ఉంది. కంచికచర్ల ఎంపియుపి స్కూల్ మొత్తం నాలుగు బూత్‌లలో పోలింగ్ కొనసాగింది. 24 బూత్ మినహా మిగిలిన అన్నిబూత్‌లలో నిబంధనల మేరకు 6 గంటలకే ఓటింగ్ పూర్తయింది. కానీ 204 బూత్‌లో మాత్రం రాత్రి తొమ్మిది గంటల సమయానికి ఇంకా 140 మంది ఓట్లు వేయవలసి ఉంది. మరో గంట వరకు ఓటింగ్ కొనసాగే అవకాశం ఉంది. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ కేంద్రానికి వచ్చినప్పటికీ ఇంకా ఓటింగ్ పూర్తి కాలేదంటూ ఓటర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఆరు గంటలకు పోలింగ్ కేంద్రంలో ఉన్న వారిని ఉంచి బయట గేట్లు మూసివేశారు. పోలింగ్ కేంద్రంలో ఉన్నవారికి మాత్రం సీరియల్ నెంబర్ ప్రకారం స్లిప్పులు పంపిణీ చేశారు. స్లిప్ నెంబర్ల ప్రకారం పిలిచి ఓట్లు వేయిస్తున్నారు. స్త్రీలు పురుషులు ఇంకా ఓట్లు వేసేందుకు క్యూలైన్లో నిలబడి ఉన్నారు. పోలింగ్ నెమ్మదిగా కొనసాగటమే ఆలస్యానికి కారణంగా అధికారులు చెప్తున్నారు. విద్యుత్ దీపాల వెలుగులో పోలింగ్ కొనసాగింది.

దేవినేని అవినాష్ కుటుంబం, దేవినేని ఉమా

ఓటు వేసిన వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ కుటుంబం

గద్దె రామ్మోహన్‌రావు కుటుంబం

వైసిపి అభ్యర్థి సామినేని ఉదయభాను దంపతులు

టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

ప్రశాంతంగా పోలింగ్

ఓటు వేసిన మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబం

వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ దంపతులు

కాంగ్రెస్ అభ్యర్థి బొర్రా కిరణ్ కుటుంబం

ప్రజాశక్తి - అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలోని డివై దాస్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో ఈవీఎంలు మొరాయించడంతో గంటసేపు పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం టెక్నికల్ సిబ్బంది వాటిని సరిచేసి పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. కాగా అవనిగడ్డ అసెంబ్లీ బరిలో జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న మండలి బుద్ధ ప్రసాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌కు ఆయన సతీమణి విజయలక్ష్మితో పాటు కుటుంబ సభ్యులతో వచ్చి ఓట్లు వేశారు. ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, ఆయన సతీమణి కెప్టెన్ లక్ష్మితో కలిసి ఏడో వార్డులోని ప్రాథమికోన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ వేదిక అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి అవనిగడ్డ జూనియర్ కళాశాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. జై భీమ్ భారత్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సముద్రాల అంబేద్కర్ కూడా జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. వీరంతా నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పోలింగ్ సరళిని పరిశీలించారు. మండలంలో అత్యధికంగా పాత ఎడ్లలంక అశ్వరావు పాలెం గ్రామాలలో ఓట్లు పోలయ్యాయి. అక్కడ పోలింగ్ ముగిసే సమయానికి 96శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు అవనిగడ్డ నియోజకవర్గం లో కనివిని ఎరుగని రీతిలో పోలింగ్ జరిగింది రాత్రి 7 గంటల సమయానికి 82. 5శాతం ఓట్లు పోలైనట్లు తెలిసింది. కొన్ని కేంద్రాల్లో పోలింగ్ జరుగుతున్నందున అది మరింత పెరిగే అవకాశం ఉంది. ఈసారి ఎక్కువగా మహిళలు యువత ఓట్లు వేసేందుకు ఆసక్తి కనబరిచారు. ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి నిలుచున్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన : జిల్లా ఎస్పీ.

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నం పోలింగ్ కేంద్రాల వద్ద చేసిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లు గుంపులుగా ఉండకుండా ఒక క్యూ పద్ధతి ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, చుట్టుపక్కల జనం గుమి గూడకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు.

పోరంకిలో ఘర్షణ

పెనమలూరు నియోజకవర్గం వైసిపి తాడిగడప పట్టణ పరిధిలో పోరంకి జడ్పీ హైస్కూల్ పోలింగ్ బూత్ వద్ద వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది ఈ సంఘటనలో ఇద్దరు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

టీడీపీ వైసీపీ కార్యకర్తలు

స్థానిక హైస్కూల్ బూత్ లో ఒకరిపై మరోకరు రాళ్ల రువ్వుకున్న టీడీపీ, వైసీపీ కార్యకర్తలు. ఆ సంఘటనను కవరేజ్ చేస్తున్న ఒక జర్నలిస్టును కూడా వైసీపీ కార్యకర్తలు గాయపరిచి ఫోను పగలగొట్టారు. వైసీపీ అభ్యర్థి జోగి రమేష్, టీడీపీ అభ్యర్థి బోడే ప్రసాద్. వీరి సమక్షంలోనే సంఘటన స్థలంలో బాహాబాహీకి ఇరు పార్టీ కార్యకర్తలు దిగారు.

తీవ్రగాయాలతో ఆసుపత్రి లో

చికిత్స పొందుతున్న ఘటన పెనమలూరు నియోజకవర్గం లో చోటు చేసుకున్నది. అలాగే పోరంకిలోని మరొక బూత్ అయినా కార్మిక నగర్ లో కూడా ఈ వైసిపి టిడిపి కార్యకర్తలు ఘర్షణకు దిగి సామాన్య ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు

మోపిదేవి లంకలో ఘర్షణ

ప్రజాశక్తి - మోపిదేవి : మోపిదేవి మండలంలోని మోపిదేవి లంక గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 120వ పోలింగ్ కేంద్రంలో మీరు పార్టీల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు మచిలీపట్నం జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి కుమారుడు అనుదీప్ పోలింగ్ కేంద్రాల సందర్శనార్థం మోపిదేవి లంక 120వ బూత్‌కు వచ్చారు. అనుదీప్‌తో పాటు పోలింగ్ కేంద్రంలోకి టిడిపికి చెందిన నేతలు వచ్చారు. అనుదీప్ వెళ్లిన తరువాత టిడిపి శ్రేణులు బూత్ గేటు వద్ద నిలిచి ఉన్నారు. అదే సమయంలో అటుగా వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, వారికి మధ్య గ్రామంలో నెలకొని ఉన్న రాజకీయ గొడవల నేపథ్యంలో తోపులాట చోటు చేసుకుంది. వైసిపికి చెందిన పలువురు క్షతగాత్రులను అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు గ్రామానికి చేరుకుని సంఘటనపై వివరాలు ఆరా తీయడంతో పాటు పరామర్శించారు. అడపావారిపాలెం పోలింగ్ కేంద్రంలో జనసేన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ వాగ్వివాదం చోటు చేసుకుంది.

ఓటు వినియోగించుకున్న బొర్రా కిరణ్

ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్స్ అభ్యర్థి బొర్రా కిరణ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గుడ్లవల్లేరు : మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సోమవారం జరిగాయి. మండలంలో 9 గంటల వరకు సుమారు 86 శాతం ఓట్లు పోలైనట్లు మండలం తహశీల్దార్ సునీల్ తెలిపారు. ఉదయం 7 గంటల నుండి ఓటర్లు తమ ఓటును వినియోగించుకునేందుకు హాజరయ్యారు. రాత్రి 9 గంటలైనా రెండు మూడు పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇటీవల ఎన్నడూ లేని రీతిలో పోలింగ్ అత్యధికంగా నమోదైనట్లు తెలిపారు. మండలంలో 41302 ఓటర్లు ఉండగా 37 వేల ఓట్లు సుమారు పోలైట్లు తెలుస్తుంది. పూర్తి సమాచారం ఇంకా రావాల్సి ఉంది.

పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామ పంచాయతీలో ప్రశాంతంగా ఓటింగ్ ముగిసింది. గ్రామంలో మొత్తం 2,451 మంది ఓటర్లకు గానూ 2045 వినియోగించుకున్నారు.

సిబిఎస్ఇ టెన్త్ ఫలితాల్లో ఆముక్త మాల్యద షణ్ముఖి ప్రతిభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సీబీఎస్ఈ టెన్త్ పరీక్షల్లో ఆముక్త మాల్యద షణ్ముఖి మంచి ఫలితాలను సాధించడం అభినందనీయ మని విజయవాడలోని శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ వంజరపు సూర్యారావు అభినందిం చారు. ఈ పరీక్షల్లో ఆముక్తమాల్యద ఇంగ్లీ షులో 93, హిందీలో 92, మ్యాథమెటిక్స్ స్టాండర్డ్ లో 89, సైన్స్ లో 95, సోషల్ సైన్స్ లో 98, అడిషనల్ సబ్జెక్ట్ ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ లో 94 మార్కులను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆముక్త మాల్యద, ఆమె తల్లిదండ్రులు సవతం ఫణి కుమార్ శ్రీని వాస్, వాణి గురుకుమారిలను స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, బంధుమిత్రులు అభినందించారు. రంగారెడ్డి జిల్లాలోని ద గ్లోబల్ ఎడ్జ్ స్కూల్లో ఆముక్త మాల్యద చదవడం జరిగింది.

సిబిఎస్ఇ ఫలితాల్లో విజ్ఞాన విహార ఘన విజయం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అత్యంత సరళతరమైన విద్యాబోధనతో విజయపరంపర కొనసాగిస్తున్న ఎనికేపాడు విజ్ఞాన విహార పాఠశాల సీబీఎస్ఈ విధానంలో నిర్వహించిన పరీక్ష ఫలితాలలో సైతం ఘనవిజయం సాధించింది. ఈ పరీక్షలకు గానూ పాఠశాల నుంచి 88 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 100శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 55 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కాగా, 33 మంది ద్వితీయ శ్రేణి ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులను విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఎం.గోవిందరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.శైలజ ఉప ప్రధానో పాధ్యాయులు జి.రామాంజనేయులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

పశ్చిమలో ప్రశాంతంగా పోలింగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 253 పోలింగ్ కేంద్రాలలో 2,55,963 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ అధికారులు ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం సాయంత్రం 6 గంటలకు ఓటింగ్ ముగిసింది. అయితే 6 గంటలలోపు లోపల వున్న వారికి అందరికీ ఓటు వేసే విధంగా ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు. ఎక్కడ కూడా ఈవీఎంలు మొరాయించ కుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామని అధికారాలు తెలిపారు.

వించిపేట పోలింగ్ బూత్‌ల వద్ద బిజెపి, వైపిపి మధ్య ఘర్షణ

పాతబస్తీ పంజా సెంటర్ సమీపంలోని వించిపేటలో గల ఊర్దూ స్కూల్, కప్పలబడి స్కూల్స్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించేందుకు బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి, టిడిపి మాజీ ఎమ్మెల్యే, మైనార్టీ నాయకుడు జలీల్‌ఖాన్, టిడిపి నాయకుడు బేగ్, నాగుల్‌మీరాలు వెళ్ళారు. దీంతో స్థానిక కార్పొరేటర్ అబ్దుల్ అర్షద్, మరికొందరు వైసిపి నాయకులు, బిజెపి, టిడిపి నాయకుల మధ్య కొంత ఘర్షణ నెలకొంది. దీంతో వెంటనే వెస్ట్ ఏసిపి, టూటౌన్ సిఐ గణేష్‌లు రంగంలోకి దిగి రెండు గ్రూఫ్‌లను చెదరగొట్టి శాంతి భద్రతలు నెలకొనే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే భవానీపురం సర్ ఆర్థర్ కాటన్ స్కూల్ వద్ద కూడా గొడవ నెలకొంది. స్థానిక జనసేన పార్టీ నాయకులు గయాసుద్దీన్ వైసిపి అభ్యర్థి షేక్ ఆసీఫ్‌కు మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గయాసుద్దీన్ ఓటు వేయటానికి వెళ్ళిన సందర్భంగా బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి మరికొందరు అక్కడకు చేరుకుని కమలానికి ఓటు వేయాలని చెప్పటాన్ని చూసిన గయాసుద్దీన్ వారిని అడ్డుకున్నాడు. దీంతో వారి మధ్య గొడవ నెలకొనటంతో పోలీసులు గయాసుద్దీన్‌ను అరెస్టు చేశారు. ఏదిఏమైనా పశ్చిమంలో చెదురు ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందనే చెప్పాలి.

విద్యాధరపురం ఆర్టీసీ ట్రైనింగ్ సెంటర్‌లోని పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు

తూర్పులో పోలింగ్ ప్రశాంతం

- 69.11 శాతం నమోదు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఒకటి రెండు చోట్ల ఇవిఎం మెషీన్లు కొద్దిసేపు మొరాయించడం తప్ప ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండానే ప్రశాంతంగా ముగిశాయి. అయితే పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయకపోవడంతో ఎండలోనే ఓటర్లు గంటల కొద్దీ నిలబడి ఓటు వేయాల్సిన పరిస్థితి ఎదురైంది. కొన్ని పోలిం గ్‌కేంద్రాల్లో ఎండ నుండి రక్షణకు కనీసం షామి యానా కూడా వేయకపోవడంతో ఎండ వేడిమి తట్టు కోలేక ఓటర్లు వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏదురైంది.

7 గంటల నుండే బారులు తీరిన ఓటర్లు

నగరంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు పెద్ద సంఖ్యలో ఓటర్లు చేరుకోవడంతో తూర్పు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఓటర్లు బారుల తీరి కనిపించారు. దీనితో ఉదయం 10 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో సందడి వాతావారణం కనిపించింది. గంట గంటకు పోలింగ్ శాతం కూడా పెరిగింది. మధ్యాహ్నం 12 గంటల నుండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కొద్దిగా పోలింగ్ శాతం కూడా తగ్గింది. ఇదిలా ఉంటే అశోక్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో విజయవాడ తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గద్దె రామమోహన్‌రావు, సతీమణి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దెఅనూరాధలు ఓటు వేశారు. వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు గుణదలలోని జియాన్ పబ్లిక్‌స్కూల్‌లో ఉదయం 7 గంటలకుఓటు వేశారు. సాయంత్రం 6 గంటలకు కూడా పెద్ద సంఖ్యలో క్యూ ఉండటంతో లోపల ఉన్న వారిని పూర్తిస్థాయిలో ఓటుహక్కు వినియోగించుకునే వరకు అధికారులు అవకాశం ఇచ్చారు.

69.11 శాతం ...

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో పోలింగ్ శాతం సాయంత్రం 6 గంటల సమయంలో 69.11 శాతం పోలింగ్ నమోదైంది. 2019, 2014 ఎన్నికలలో పోల్చి చూస్తే ఈసారి పోలింగ్ శాతం పెరిగింది. 2019లో విజయవాడ తూర్పునియోజకవర్గం 67.50 శాతం ఉండగా, 2014లో 65,87 శాతంగా ఉంది. నియోజకవర్గంలో మొత్తం 2,70,624 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 1,32,441 మంది ఉండగా, మహిళలు, 1,38,100 మంది ఉన్నారు. ఇదిలా ఉంటే తొలిసారిగా ఓటు హక్కు వచ్చినవారు నూరుశాతం ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

మైలవరంలో 78 శాతం పోలింగ్

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గంలో సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 78 శాతం పోలింగ్ నమోదైనట్లు జాయింట్ కలెక్టర్, మైలవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంపత్ కుమార్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవగా 6 గంటలకే మహిళలు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని క్యూలైన్లో నించున్నారు. ఉదయం వాతావరణం చల్లగా ఉండటంతో ఓటు వేసేందుకు అధిక సంఖ్యలో ఓటర్లు హాజరయ్యారు. దీంతో కొన్నిచోట్ల తోపులాట జరిగింది. మైలవరం 91 బూత్‌లో 50 మంది ఓటు వేసిన తర్వాత ఈవీఎం ఆగటంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. మరల కొంత సమయం తర్వాత ఈవీఎంను పునరుద్ధరించడంతో ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. మైలవరం తారకరామానగర్, గర్ల్స్ హై స్కూల్ వద్ద వైసీపీ, టిడిపి నాయకులకు తోపులాట జరగటంతో కొంతసేపు ఉద్రిక్తతకు దారి తీసింది. పుల్లూరులో 70 పోలింగ్ బూత్ వద్ద, మహిళలు, పురుషులకు ఒకే రూమ్ కేటాయించడంతో తోపులాట జరిగింది. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు అసహనం వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల ఓటింగ్ సమయం దాటిన క్యూ లైన్‌లో ఉన్నవారికి స్లిప్పులు ఇచ్చి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. నియోజకవర్గంలో చిన్నచిన్న సంఘటనలు తప్ప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

CHANGE OF NAME

I, **SHAIK ZAREENA** (Old Name), W/o. Yalamanchili Srinivasa Rao, Resident of Plot No.15, YSR Jagananna Colony, Pooragutta, Mylavaram Mandal, NTR District - 521230, Andhra Pradesh. I have changed my name as **YALAMANCHILI SANDHYA** (New Name) W/o. Yalamanchili Srinivasa Rao. Hereafter my name is known as **YALAMANCHILI SANDHYA** (New Name) W/o. Yalamanchili Srinivasa Rao.

సిబిఎస్‌సి పదో తరగతి ఫలితాలలో ఎన్‌ఎస్‌ఎం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిబిఎస్‌సి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నగరంలోని ఎన్‌ఎస్‌ఎం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్‌బ్రదర్ రాయప్ప రెడ్డి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. తమపాఠశాల నుండి మొత్తం 269 మంది విద్యార్థులు హాజరుకాగా 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. తమ విద్యార్థిని లాస్య 500 మార్కులకుగానూ 488 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానం సాధించగా, మరో విద్యార్థి సాయి రోహిత్ 486 మార్కులతో ద్వితీయ స్థానం సాధించాడని తెలిపారు. శిరిగిరి వెంకట సాయి రామ్ చరణ్ 500 మార్కులకుగాను 481 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ రెవరెంట్ బ్రదర్ మాంటీ, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ బాలారెడ్డి అభినందించారు.

రింగ్ సెంటర్లో భారీగా ట్రాఫిక్ జామ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుండి విజయవాడ వైపు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎన్నికల వేళ ఓటు వేసి స్వస్థలాలకు తిరిగి హైదరాబాద్ వైపు వెళుతున్న కార్లతో హైదరాబాద్‌కు కార్లు క్యూ కట్టాయి.

ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సీతారాంపురంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి మందిరం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఉదయం 7 గంటలకు విశేష అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి శ్రీనివాసులకళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల కృష్ణమాచార్యులు పర్యవేక్షణలో గుండెపూడి వెంకట నాగ చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఊటుకూరి రామకృష్ణారావు, కన్యాకుమారి నిర్వహణలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

పెనుగంచిప్రోలులో క్యూలైన్లు

ఓటు వేసిన పశ్చిమ వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్

వైసిపి నందిగామ అభ్యర్థి మొండితోక జగన్మోహన్‌రావు

ఇండియా వేదిక బలపర్చిన అభ్యర్థి కోటేశ్వరరావు

ప్రశాంతంగా పోలింగ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్య సుమారు 10 శాతం నమోదైన పోలింగ్ మందకొడిగా సాగింది. అనంతరం పోలింగ్ శాతం పెరిగింది. కొన్ని కేంద్రాలలో వీల్‌చైర్‌లు అందుబాటులో లేకపోవడంతో వికలాంగులు ఇబ్బంది పడ్డారు. ఓటు వేసేందుకు సమయం మించిన తరువాత కూడా ఇంకా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలి రావడంతో అనేక పోలింగ్ కేంద్రాలకు పోలీసులు తాళాలు వేశారు.

కేంద్రంలో ఉన్నవారికి మాత్రమే ఓటు వేసేందుకు అనుమతి ఇస్తామన్న పోలింగ్ అధికారులు చెప్పడంతో ఓటర్లు వెనుదిరిగారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో మండల ప్రజా పరిషత్ స్కూల్ (వివిఎమ్) వద్ద ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. లోపలికి వెళ్లాలన్న, బైటకు రావాలన్న ఒకటే గేటు ఉండటంతో 3 బూత్‌లు ఒకేచోట ఏర్పాటు చేయడంతో స్త్రీలకు, పురుషులకు కనీసం లోనికి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడ్డారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ 163 నెంబర్ బూత్‌లో ఇవిఎంలు మొరాయించడంతో సుమారు గంట పాటు పోలింగ్ నిలిచిపోవడంతో ఓటర్లు క్యూలో ఇబ్బందులు పడ్డారు. గంట సమయం తరువాత తిరిగి పోలింగ్ ప్రారంభమైంది. 162వ నెంబర్ బూత్‌లో ఏజెంట్ల మధ్య వాగ్వాదం జరగడంతో 45 నిమిషాలు పోలింగ్ నిలిచింది. పోలీసులు జోక్యంతో పోలింగ్ ప్రారంభమైంది.

ఓటు హక్కు వినియ్నోగించుకున్న తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : స్థానిక జిల్లా పరిషత్ (జడ్పీ) హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి కూటమి టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. ఓటు వేసేందుకు ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య నందిగామ టౌన్ అంబర్ పేట, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

ప్రశాంతంగా పోలింగ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గ పరిధిలోని నందిగామ, చందర్లపాడు, వీరులపాడు, కంచికచర్ల మండలాల్లో ఉన్న 222 పోలింగ్ బూత్‌లలో పెద్ద ఎత్తున ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం వాతావరణం చల్లబడి మేఘావృతంగా ఉండటంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివచ్చారు. పలు చోట్ల ఇవిఎంలు మొరాయించినప్పటికీ ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి సరి చేయడంతో ఇబ్బందులు లేకుండా పోలింగ్ నడిచింది. నందిగామ శాసనసభ్యులు, వైసిపి అభ్యర్థి మొండితోక జగన్మోహన్‌రావు నియోజకవర్గ పరిధిలోని చందర్లపాడులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ నందిగామ కంచికచర్ల లోని పోలింగ్ బూత్‌లలో పర్యటించి ఓటింగ్ సరళి పరిశీలించారు. ఎన్నికల అధికారులు పోలింగ్ బూతులు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌ల వద్దకు ఓటర్లను కానీ ఏజెంట్ గాని సెల్‌ఫోన్లు తీసుకుని రానివ్వలేదు. నందిగామ ఎంజిహెచ్ స్కూల్ వద్ద ఎంఎల్‌ఎ, పోలీసు వారికి స్వల్ప ఉద్రిక్తత ఏర్పడినప్పటికీ నందిగామ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఎలాంటి వివాదాలు జరగకుండా చేయగలిగారు. పట్టణ పరిధిలోని 20 వార్డుల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. నందిగామ నియోజకవర్గంలో సాయంత్రం ఐదు గంటల వరకు 80 శాతం పోలింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సాయంత్రం 6:00 వరకు పోలింగ్ కొనసాగుతోంది. అయితే ఉదయం చల్లబడిన వాతావరణం మధ్యాహ్నం నుంచి భానుడు తన ప్రతాపం చూపడంతో పోలింగ్ మందుకోడిగా కొనసాగింది. సాయంత్రం నాలుగు గంటల నుండి తిరిగి మళ్లీ పోలింగ్ బూత్‌ల వద్ద భారీ క్యూలైన్లు కనిపించాయి. పోలింగ్ బూత్‌ల క్యాంపస్‌లో సాయంత్రం 6 గంటలకు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది.

దాడి అప్రజాస్వామీకం- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఇంచార్జ్ యలాగల నూకనమ్మ యాదవ్

ప్రజాశక్తి - నందిగామ : చీరాల మండలం గవినివారిపాలెం గ్రామంలో పోలింగ్ బూత్ సందర్శనకు వెళ్లిన ఎం.ఎం కొండయ్య యాదవ్ మీద వైసీపీ కార్యకర్తలు దాడి చేయడం వారి ఓటమికి మరో నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఇంచార్జ్ యలాగల నూకనమ్మ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నందిగామలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విలువలు విశ్వాసనీయత, విధేయత ఉన్న బలహీన వర్గాల నాయకుడు కొండయ్య యాదవ్ ఏనాడూ ఎవర్ని ఉద్దేశించి తప్పుగా మాట్లాడే వ్యక్తి కాదన్నారు.

మూలపాడులో ఎన్నికల అధికారి సస్పెన్షన్

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పిఓ రమేష్‌ను ఎన్నికల అధికారులు సస్పెండ్ చేశారు. మూలపాడులో టిడిపికి చెందిన వ్యక్తులు దొంగ ఓట్లు వేస్తున్నారు అంటూ వైసిపి ఏజెంట్లు ఆందోళనకు దిగటంతో ఎన్నికల సరళిని పరిశీలించిన అధికారులు పీఓను సస్పెండ్ చేశారు. అమెరికాలో ఉంటున్న ధీరజ్, దినేష్ ఓట్లను గరికపాటి సీతారామయ్య, గరికపాటి శివ వేసినట్లుగా గుర్తించారు. ఓటును ఆపమని ఏజెంట్లు చెప్పిన పిఓ ఎంపి ఓటును వేయించారని వైసిపి ఏజెంట్లు ఆరోపించడంతో పిఓని సస్పెండ్ చేసి కొత్త పిఓతో ఎన్నికల ప్రక్రియను కొనసాగించారు. ఇరు వర్గాల మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

పోలింగ్‌కు ముందే ఓటర్లు

పెనుగంచిప్రోలు : మండలంలో 47 పోలింగ్ కేంద్రాల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటలకే ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. పోలింగ్ స్టేషన్లలో మాక్ డ్రిల్‌కు ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం విశేషం. ఉదయం నుండి 10 గంటలు వరకు వాతావరణం చల్లగా వుండటంతో వృద్ధులు వికలాంగులతో పాటు మిగిలిన ఓటర్లు సైతం ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఎండ వేడిమి పెరిగే కొద్ది కొంత మేర పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తగ్గినప్పటికీ మధ్యాహ్నం మూడు గంటలు తర్వాత అధికంగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. సాయంత్రం 6 గంటలు తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు క్యు లైన్స్‌లో వున్నారు. నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వరావు ఎప్పటికప్పుడు ఎన్నికల సరళిని మానిటరింగ్ చేశారు. మండలంలో నూతనంగా ఓటు హక్కును పొందిన యువతి యువకులు ఏంతో ఉల్లాసంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి ఓట్లు వేశారు. నవాబు పేట, కోళ్ళి కూళ్ళ, అనిగండలపాడు, శివపురం లాంటి సమస్యాత్మక గ్రామాల్లో ఇరు వర్గాలు కవ్వింపు చర్యలకు, పాల్పడి పరస్పరం దూషించి కావడంతో పోలీస్ అధికారులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టి అందరికీ సర్ది చెప్పి ఓటింగ్ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సరైనా సదుపాయాలు ఏర్పాటు చేయడంలో అధికారులు వైఫల్యం చెందారు. కనీసం తాగునీరు, టెంట్స్ కూడా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స శిబిరాల్లో సరైనా మందులు కూడా ఏర్పాటు చేయలేదు. నామ మాత్రంగా ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు.

ఓటు వేసిన వైసీపీ పశ్చిమ అభ్యర్థి ఆసిఫ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ ఆర్ సి ఎం స్కూల్‌లో 199 బూత్‌లో వైసీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా షేక్‌అసిఫ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమఓటు హక్కు వినియోగించుకోవాలనిచ అది మనందరి బాధ్యత అని అన్నారు. ఎలక్షన్ కమిషనర్ పోలింగ్‌బూత్‌లో ఏర్పాట్లు అన్నీ బాగానే చేశారన్నారు. కానీ ఒక గంట సేపు ఈవీఎంలు పనిచేయడం ఆగాయని, అధికారులు వచ్చి సరిచేసిన తర్వాత మళ్లీ పోలింగ్ మొదలైందన్నారు. భవానిపురంలోని సర్ ఆర్థర్ కాటన్ పబ్లిక్‌స్కూల్‌లోని పోలింగ్ బూత్ నెంబర్ 24లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎన్నికల అధికారులను ఆకుల శ్రీనివాస్ కోరడం జరిగింది.

ఓటు వేసిన టిడిపి నాయకులు బుద్దా వెంకన్న దంపతులు

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఓటు హక్కును టిడిపి ఉత్తరాంధ్ర పార్లమెంటరీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఆయన సతీమణి భూలక్ష్మి వినియోగించుకున్నారు. స్థానిక వన్‌టౌన్‌లోని బస్వ అప్పలస్వామి మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్, రూమ్ నెంబర్ 2, బూత్ నెం.163 లో కుటుంబ సమేతంగా వైసిపి నాయకులు పోతిన వెంకట మహేష్ ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనంతరం అన్నపూర్ణాదేవి స్కూల్, చిట్టినగర్ మట్టా లాజరు స్కూల్, ఎస్‌ఎఎస్ కళాశాల,మాలెంపాటి స్కూల్ తదితర ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లను సందర్శించి బూతులలో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న సిపిఐ అభ్యర్థి కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని టైలర్ పేట ఆర్.సి.యం స్కూల్లో పోలింగ్ బూత్ నెంబర్ 126లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

గంపలగూడెంలో క్యూలైన్లలో ఓటర్లు

ఓటు వేసిన బుద్దా వెంకన్న దంపతులు

టిడిపి నందిగామ అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామలో క్యూలైన్లో ఓటర్లు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.